మే 20 నుంచి జూన్ 3వరకు టెట్

- డీఎస్సీ కంటే ముందే నిర్వహణ
- తొలిసారిగా సీబీటీ పద్ధతిలో..
- 27 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తుల స్వీకరణ



నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. డీఎస్సీ పరీక్షల కంటే ముందుగానే టెట్ నిర్వహించాలని నిర్ణయించింది. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. గురువారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన టెట్–2024 నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. తొలిసారిగా టెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)లో నిర్వహించనున్నట్టు తెలిపారు. వివరాలకు http://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

డీఎస్సీ అభ్యర్థులకు హరీశ్‌రావు శుభాకాంక్షలు

డీఎస్సీ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని డీఎస్సీ కంటే ముందే టెట్ పరీక్ష నిర్వహిస్తామని నిర్ణయించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ట్వీట్ చేశారు. టెట్ నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రంలో 7 లక్షలకు పైగా విద్యార్థులు డీఎస్సీ పరీక్షకు అర్హత కోల్పోతున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం టెట్ నిర్వహించాలి.' అని ఈ నెల 12న ప్రభుత్వానికి బీఆర్‌ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు లేఖ ద్వారా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 'టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయం. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని ఆయన ట్వీట్ చేశారు.

సబ్ కమిటీకి 'డీఎస్సీ-2008' విధి విధానాల బాధ్యత

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ–2008 బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చే అంశంపై విధివిధానాల ఖరారు బాధ్యతను ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘానికి అప్పగించింది. అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఇటీవల క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్వీస్ నిబంధనలు, షరతులు తదితర అంశాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సబ్ కమిటీకి సూచించింది. 317 జీవోపై అధ్యయనానికి మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీకి ఈ బాధ్యతలనూ అప్పగించింది. విద్యాశాఖ సహకరించాలని ఆదేశించింది.

డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, మార్చి14 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఉచిత శిక్షణకు ఏప్రిల్ 5లోపు దరఖాస్తు చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. 7వేల మంది ఎస్జీటీ అభ్యర్థులకు, 3 వేల మంది స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఈ శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్, స్టడీ మెటీరియల్ ఖర్చును అందిస్తామని తెలిపారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలు మించని అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. బీఎడ్, టెట్, డైట్ మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని చెప్పారు. వివరాలకు 040 24071178, 27077929 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

గ్రూప్-1 దరఖాస్తుకు గడువు పొడిగింపు

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): గ్రూప్–1 దరఖాస్తులకు మరో రెండు రోజుల గడువు పొడిగిస్తూ టీఎస్‌పీఎస్సీ నిర్ణయం తీసుకొన్నది. ఈ నెల 14 నాటికే గడువు ముగిసినా, చివరి రోజు సర్వర్ మొరాయించటంతో చాలా మంది దరఖాస్తు చేసుకోలేక పోయారు. ఫిర్యాదులు వెల్లువెత్తటంతో గడువు పొడిగించారు. ఈ నెల 16 వరకు గ్రూప్–1కు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించినట్టు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు. కాగా, గతంతో పోల్చితే ఈసారి గ్రూప్–1కు దరఖాస్తు చేసుకున్నవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. డీఈడీ, బీఈడీ పూర్తిచేసినవారు డీఎస్సీ, గురుకుల పోస్టుల వైపు మొగ్గు చూపుతుండటమే కారణమని తెలుస్తున్నది.

ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించాలి

- పకడ్బందీగా 'పది' పరీక్షలు
- 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహణ
- హాజరుకానున్న 5,08,385 మంది

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవోలను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో మాస్ కాపీయింగ్ అరికట్టేందుకు పరీక్షల విభాగం కఠిన నిర్ణయం తీసుకొన్నదని, దీనిని అమలు చేయాలని సూచించారు. పదోతరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన డీఈవోలకు అదనపు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే పరీక్షలకు 5,08,385 (బాలురు 2,57,952, బాలికలు 2,50,433) మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 2,676 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. విద్యార్థులకు ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతించాలని చెప్పారు. పరీక్షల నిర్వహణలో అవకతవకలకు ఇన్విజిలేటర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. కాపీయింగ్ పట్టుబడిన విద్యార్థులు పరీక్షల నుంచి డిబార్ అవుతారని, అదే సమయంలో ఉపాధ్యాయులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకొని, ఇన్విజిలేషన్ విధుల నుంచి తొలగించాలని సూచించారు. పరీక్షల సమయంలో సమాచారం, ఫిర్యాదులకు 040–23230942 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

విద్యా - ఉద్యోగ సమాచారం

• నేటి నుంచి ఒంటిపూట బడులు

రాష్ట్రవ్యాప్తంగా అమలుకు చర్యలు.. డీఈవోలకు విద్యాశాఖ ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఎండలు తీవ్రమవుతున్న దృష్ట్యా ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్టు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తప్పకుండా ఒంటిపూట బడులను అమలులోకి తీసుకురావాలని ఆదేశించారు. లేనిపక్షంలో అన్ని రకాల చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. దీనిపై ఇప్పటికే డీఈవోలకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఒంటిపూట తరగతులు ఉంటాయని వెల్లడించారు. ప్రతి పని దినం నాడు 12.30 గంటలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని స్పష్టంచేశారు. పదో తరగతి పరీక్షలకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు.

• అసిస్టెంట్ లోకో పైలట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించే అసిస్టెంట్ లోకో పైలట్ పరీక్షకు సన్నద్ధమయ్యే ఎస్టీ, ఎస్సీ, బీసీఈ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 15 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. వంద మంది (ఎస్టీ 75 మంది, ఎస్సీ 15, బీసీ 10 మంది) అభ్యర్థులకు రెండు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుందని తెలిపింది. శిక్షణ కాలంలో స్టడీ మెటీరియల్‌తోపాటు, స్టైఫండ్ కూడా చెల్లించనున్నట్టు వెల్లడించింది.

• గ్రూప్1 మెయిన్‌పై సుప్రీంకు ఏపీ ప్రభుత్వం

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : ఏపీపీఎస్సీ 2018 డిసెంబర్‌లో నిర్వహించిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను రద్దు చేయాలని ఆ రాష్ట్ర హైకోర్టు బుధవారం తీర్పునిచ్చిన నేపథ్యంలో ఉద్యోగులకు భరోసా కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఉద్యోగులెవరూ ఆందోళన చెందవద్దని, హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళతామని ప్రకటించింది. జవాబుపత్రాల మ్యానువల్ మూల్యాంకనంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, రెండుసార్లు మ్యానువల్ విధానంలో మూల్యాకనం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ పలువురు అభ్యర్థులు గతంలో ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు అభ్యర్థుల ఎంపికలో అవకతవకలు జరిగాయని గుర్తించి మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసింది. ఆరునెలల్లో మళ్లీ పరీక్ష నిర్వహించాలని, పరీక్షకు ముందు అభ్యర్థులకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని ఏపీపీఎస్సీని ఆదేశించింది. హైకోర్టు తాజా తీర్పుతో ప్రస్తుతం గ్రూప్ –1 అధికారులుగా ఉన్న 143 మంది ఉద్యోగాలు కోల్పోయినట్లైంది.

• ఆర్మీతో మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఒప్పందం

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) /కంది : భారత రక్షణ రంగం ఆయుధ సంపత్తిలో అత్యంత కీలకమైన 693 బీఎంపీ-II, బీఎంపీ -IIఎం (శరత్ ట్యాంకు) వాహనాలను అప్‌గ్రేడ్ చేసేందుకు ఇండియన్ ఆర్మీతో మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఒప్పందం చేసుకున్నది. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖతో గురువారం ఓడీఎఫ్ (ఏవీఎన్‌ఎల్) సీఎండీ సంజయ్ ద్వివేది ఒప్పందం చేసుకున్నారు. ఆర్మర్డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్‌ఎల్)కు చెందిన ఫ్యాక్టరీలో ఒకటైన మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (సంగారెడ్డి జిల్లా కందిలో) శరత్ యుద్ధ ట్యాంకులలో నైట్ ఎనేబుల్‌మెంట్, ఫైర్ కంట్రోల్ సిస్టమ్‌ను అప్‌గ్రేడ్ చేయనున్నది.

• జీవో 46ను రద్దు చేయండి

సెక్రటేరియట్ వద్ద నిరుద్యోగుల ఆందోళన

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : వివాదాస్పద జీవో46ను తక్షణమే రద్దు చేయాలని కానిస్టేబుల్ అభ్యర్థులు గురువారం సెక్రటేరియట్ వద్ద భారీ ఆందోళన చేపట్టారు. బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు చేసిన తప్పిదం వల్ల అనేకమంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో ఉంటున్నవారికి తక్కువ మార్కులు వచ్చినా ఉద్యోగాలు వస్తున్నాయని, గ్రామీణ అభ్యర్థులకు ఎక్కువ మార్కులు వచ్చినా ఉద్యోగం రావడం లేదని వాపోయారు. గ్రామాల్లో పుట్టడమే పాపమా? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో తమకు ఇచ్చిన మాట ప్రకారంగా వెంటనే జీవో 46ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

• 'స్త్రీ నిధి' మహిళలకు ప్రమాద బీమా

10 లక్షల వరకు వర్తింపు.. 64.35 లక్షల మందికి లబ్ధి

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలకు ప్రభుత్వం రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా సదుపాయం కల్పించింది. గురువారం నుంచే ఈ పథకం అమలులోకి వస్తుందని పేర్కొంటూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. స్త్రీ నిధి సంస్థ ఆధ్వర్యంలో 64.35 లక్షల మంది మహిళలకు కలిపి గ్రూప్ ఇన్సూరెన్స్ కింద దీనిని అమలు చేయనున్నది. ఈ పథకం కింద ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10 లక్షల వరకు బీమా పరిహారం అందనున్నది. ఈ పథకానికి ప్రభుత్వం ఏటా రూ.96.53 కోట్లు ఖర్చు చేయనున్నది. మరోవైపు 'లోన్ బీమా' పథకం అమలుకు సైతం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న ఎస్‌హెచ్‌జీ సభ్యులకు అదనంగా రూ.2 లక్షల కవరేజీ లభిస్తుంది. ఈ డబ్బుతో రుణం చెల్లించేందుకు అవకాశం కలుగనున్నది.

పనికో పర్సెంటేజీ.. ఫైల్‌కో రేటు

- విద్యాశాఖలో అవినీతి మాయాజాలం
- లంచాలకు అలవాటు పడిన శాఖ సిబ్బంది
- బహిరంగంగా బేరాలు.. అక్రమార్జనలు
- డీఈవో కార్యాలయాల్లో వసూళ్ల పర్వం
- తారస్థాయికి అవినీతి, అవకతవకలు
- అందుబాటులో ఉండని అధికారులు

విద్యాశాఖ సిబ్బంది : సార్ నమస్తే ఏమైంది.

పాఠశాల యాజమాన్యం : ఫైనాన్సియల్‌గా టైట్ ఉంది. డబ్బులిస్తేనే పని అవుతుందా?

విద్యాశాఖ సిబ్బంది : ఎన్నిరోజులైంది. ఏదైనా చూడు.. ఈ రోజు సబ్మిట్ చేయాలి.

పాఠశాల యాజమాన్యం : 25 వేలు రూ.30 వేలు కావాలంటే ఎక్కడి నుంచి తేవాలి. డబ్బు పంపలేదనే ఆపారా?

విద్యాశాఖ సిబ్బంది : ఏదో ఒకటి పంపించండి. అందరికి కలిపి 25 వేలు పంపండి

పాఠశాల యాజమాన్యం : అన్ని డాక్యుమెంట్లు సరిగ్గానే ఉన్నాయి కదా.. మేమేం తప్పు చేయలేదు. ఇప్పుడు రూ.25 వేలు ఇస్తాం కానీ ఫిక్స్‌డ్‌గా ఇంత అని చెబితే మా లెక్కల్లో రాసుకుంటాం.

విద్యాశాఖ సిబ్బంది : ప్రస్తుతానికైతే 10 వేలు పంపించండి

పాఠశాల యాజమాన్యం : పది వేలు సరిపోతాయా? మళ్లీ హాల్‌టికెట్లకు వేరే ఇవ్వాల్నా?

విద్యాశాఖ సిబ్బంది : పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ఫోన్ కూడా చేయను.

ఇదీ హైదరాబాద్ జిల్లాలోని ఓ పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ సిబ్బంది మధ్య జరిగిన సంభాషణ. ఈ సంభాషణే విద్యాశాఖలో అవినీతి రాజ్యమేలుతుందనడానికి ఓ తాజా ఉదాహరణ.

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర విద్యాశాఖలోని అన్ని కార్యాలయాలకు అవినీతి చీడ పట్టుకున్నది. ఏదైనా పనికోసం వచ్చే వారిని డీఈవో కార్యాలయం మొదలు వివిధ కార్యాలయాల్లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది పీల్చి పిప్పి చేస్తున్నారు. ఫైల్‌కో రేటు.. పనికో పర్సంటేజీ చొప్పున అందినకాడికి దండుకుంటున్నారు. ఇక్కడ ఫైళ్లు కదలాలంటే చేతులు తడపాల్సిందే. అధికారులు, సిబ్బంది వేధింపుల భరించలేక ఏసీబీని ఆశ్రయించే వరకు పరిస్థితి వచ్చింది. ఇక్కడ స్కూళ్ల అనుమతులు కావాలన్నా.. పర్మిషన్ టు ఓపెన్ (పీటీవో) ఎక్స్‌టెన్షన్ టు రికగ్నిజేషన్ (ఈటీఆర్)ల జారీ దందా పెద్ద మొత్తంలో సాగుతున్నది. ఆఖరికి పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలనకు వచ్చే వారిపేర్లతోనూ వసూళ్ల దందా సాగుతున్నది. టీసీ పుస్తకాలు మొదలుకుని హాల్‌టికెట్లు ఇచ్చేందుకు, నామినల్ రోల్స్ సమర్పణకు ప్రైవేట్ స్కూళ్లు ఎంతోకొంత ముట్టజెప్పాల్సిందే.

ఈ అధికారి రూటే సెప'రేట్'

డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో (డీఎస్ఈ) పనిచేసే ఓ ఉద్యోగి లంచాలు పుచ్చుకోవడంలో చాలా ప్రత్యేకతను చాటుకుంటారన్న ప్రచారం ఉన్నది. ఈయన ఏజెంట్లు, కిందిస్థాయి ఉద్యోగులపై అస్సలు ఆధారపడరు. చేతికి మట్టి అంటకుండానే పుచ్చుకుంటారు. సాయంత్రం ఇంటికెళ్లే సమయం వరకు వేచి చూసి.. లంచం ఇచ్చే వ్యక్తిని ఆయా మొత్తాన్ని ఆరుబయట చెట్లపొదల్లో, చెత్తలో వేసి వెళ్లమని చెప్తుంటాడు. అక్కడ వేయగానే ఏసీబీ సహా ఇతరులు ఎవరూ రాలేదని నిర్ధారించుకుని తాను వెళ్లి ఆ మొత్తాన్ని జేబులో వేసుకుని వెళ్తారు.

ఫోకల్‌కో రేటు.. నాన్ ఫోకల్‌కో రేటు!

కోర్టు ఉత్తర్వుల ద్వారా నూతన పోస్టింగులు, బదిలీలు జరిగాయంటే ఖమ్మం జిల్లాలోని డీఈవో కార్యాలయాల అధికారులకు పండుగే. ఫోకల్ పోస్టుకో రేటు.. నాన్ ఫోకల్ పోస్టుకో రేటు చొప్పున వసూలు చేస్తుంటారని గుసగుసలు. ఇటీవల 20 మంది స్పౌజ్‌లకు పోస్టింగ్ విషయంలో భారీ అవినీతే వెలుగుచూసింది. తొలుత ఒకచోట ఆర్డర్లు జారీ చేసి, ఆ తర్వాత అమ్యామ్యాలు పుచ్చుకొని అనుకూలమైన చోట పోస్టింగులను జారీచేశారు. కారుణ్య నియామకాల విషయంలోనూ భారీగా డబ్బు చేతులు మారుతున్నది. మధిరలో అటెండర్ నుంచి రికార్డు అసిస్టెంట్ ప్రమోషన్‌కు అక్కడి ఓ అధికారి ద్వారా రూ.20 వేలు పుచ్చుకున్నట్టు తెలిసింది. పాస్‌పోర్ట్ ఎన్‌వోసీల జారీ విషయంలోనూ చేతులు చాస్తున్న పరిస్థితులు ఉన్నాయి.

వసూలు చేసి సొమ్ము తిరిగిచ్చేశారు!

నిర్మల్ జిల్లా డీఈవో కార్యాలయంలో అవకతవకలకు అంతూపంతు లేకుండాపోతున్నది. కొంతకాలం క్రితం కేజీబీవీ సీఆర్టీలు, పీజీసీఆర్టీలుగా ఎంపికైన ఉపాధ్యాయుల నుంచి డబ్బు వసూలు చేసిన ఘటన ఇక్కడ వెలుగుచూశాయి. ఒక్కొక్కరి నుంచి రూ.10 వేల చొప్పున వసూలు చేసిన విషయం రచ్చకెక్కింది. తీరా ఓ ఉపాధ్యాయ సంఘం చొరవతో ఆ సొమ్మును తిరిగి ఇచ్చేశారు. సైన్స్‌ఫెయిర్ కోసమని ప్రైవేట్ స్కూళ్ల నుంచి వసూళ్లకు పాల్పడ్డట్టు ఆరోపణలు ఉన్నాయి. ఉపాధ్యాయ బదిలీల్లో కొందరు టీచర్లు నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి లబ్ధిపొందేందుకు ప్రయత్నించినా చర్యలు తీసుకోలేదు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవడంలోనూ విఫలమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి.

ముడితేనే ముందుకు..

పాఠశాలలకు అనుమతులంటే విద్యాశాఖకు పండుగనే చెప్పాలి. ముడితేనే ముందుకు అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం నడుస్తున్నది. పర్మిషన్ టూ ఓపెన్ (పీటీవో), ఎక్స్‌టెన్షన్ టూ రికగ్నిజేషన్ (ఈటీఆర్)ల జారీ పెద్ద దందాను తలపిస్తున్నది. కొంతకాలం క్రితం హైదరాబాద్ జిల్లాలో ఓ పాఠశాల యాజమాన్యం పీటీవో కోసం దరఖాస్తు సమర్పించింది. నెలలు గడిచినా పని కాలేదు. దీంతో రూటుమార్చిన యాజమాన్యం తెలిసిన ఓ ఉన్నతాధికారిని సంప్రదించింది. ఆయన చెప్పిన ఓ అధికారిని కలవడం, ఆయన ఎంతకావాలో సెలవియ్యడం, ఆ మొత్తాన్ని చేతిలో పెట్టినరోజే ఫైల్ మెరుపువేగంతో ఆమోదం పొందడం గమనార్హం.

కొందరు చిక్కరు.. దొరకరు!

కొందరు డీఈవోల పరిస్థితి చిక్కరు దొరకరు.. అన్నట్టుగా ఉన్నది. వరంగల్, కరీంనగర్, హనుమకొండ జిల్లాల విద్యాశాఖ అధికారులు మందీమార్బలాన్ని వేసుకుని పాఠశాలల పర్యవేక్షణ పేరుతో హల్‌చల్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వీరు కార్యాలయంలో అస్సలు కనిపించరని సాక్షాత్తు టీచర్లే వాపోతున్నారు. కొంతమంది ఫోన్లు కూడా ఎత్తడం లేదంటున్నారు. ఈ మూడు జిల్లాల్లోని ఓ డీఈవో ఉదయం పదకొండు గంటలకు అటూ ఇటుగా వచ్చి ఓ గంట ఉండి గయాబ్ అవుతున్నారని సాక్షాత్తు కార్యాలయ వర్గాలే స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్‌కు ఆనుకొని ఉన్న ఓ జిల్లా డీఈవో ఫోన్లే ఎత్తరని.. అందుబాటులో ఉండరని ఆరోపణలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో డిప్యూటేషన్లకు రెండు, మూడు లక్షలు వసూలు చేస్తున్నారన్న విషయం బహిరంగ రహస్యమే. హైదరాబాద్ ఆర్జేడీ కార్యాలయంపైనా పలు ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యాలయంపై రెండుసార్లు ఏసీబీ దాడులు జరిగి, రెడ్‌హ్యాండెడ్‌గా కార్యాలయ సిబ్బంది దొరికారు. అయినా అవినీతి చాయలు కనిపిస్తూనే ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

ఆయిల్‌ఫెడ్ ఎండీగా అశోక్‌రెడ్డికి బాధ్యతలు

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): ఉద్యాన శాఖ కమిషనర్ అశోక్‌రెడ్డికి ఆయిల్‌ఫెడ్ ఎండీగా ప్రభు త్వం అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయిల్‌ఫెడ్ ఎండీగా ఉన్న సురేందర్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఓఎస్డీగా నియమించారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు ప్రకటన PUB/0262

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 02.04.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, టెండరు నం. C_SG_36_489, **తేది:** 11.03.2024. **పని పేరు:** వివిధ లొకేషన్ల వద్ద BPQ-KZJ, KZJ-KI, KZJ-SC, SC-WD, VKB-PRLI, MAGH-GDCR & PDPL-NZM సెక్షన్లపై (i) TTRR (TWS)-54 సెట్లు, (ii) TTRR (TWS+WCMSC)-50 సెట్లు, (iii) TTRR (WCMS)-36 సెట్లు, (iv) TTRR (CS-CMSC)- 8 సెట్లు, (v) TTRR (CMSAC)-1 సెట్, (vi) TTRR (DS)-4 సెట్లు, (vii) SEJ-72 సెట్లు, (viii) GJ-176 నం. & TTR (TPR) - ప్యాడ్స్ మాత్రమే–302 సెట్లు (SC డివిజన్‌లో). **సుమారు విలువ:** రూ. 2,03,78,192.55, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 2,51,900/–, **టెండరు బుక్ ధర:** రూ. 0/–

క్ర.సం.2, టెండరు నం. C_SG_36_490, **తేది:** 11.03.2024. **పనిపేరు:** సికింద్రాబాద్ డివిజన్– KI-KZJ & WD -SC సెక్షన్: TTRR (TWS)- మొత్తం 8 సెట్లు, KZJ-KI (1 ఇన్ 12–సెట్లు) & WD-SC (1 ఇన్ 12–2 సెట్లు, 1 ఇన్ 16–1 సెట్) కొరకు కొత్త 60 Kg TWS తో రన్నింగ్ లైన్స్‌లో ప్రస్తుతం ఉన్న 52/60Kg స్విచ్‌లు, లెడ్ రైల్స్ మరియు క్రాసింగ్స్ యొక్క త్రూ టర్నౌట్ రైల్స్ రెన్యువల్. 2. సికింద్రాబాద్ డివిజన్ -SC WD సెక్షన్ : (i) TTRR (TWS + WCSMSC)- మొత్తం 11 సెట్లు, WD -SC సెక్షన్ (1 ఇన్ 12– 10 సెట్లు & 1 ఇన్ 16–1సెట్) కొరకు వెల్డబుల్ CMS క్రాసింగ్‌తో ప్రస్తుతమున్న 52/60 Kg TWS యొక్క త్రూ టర్నౌట్ ఆఫ్ రైల్స్ రెన్యువల్. (ii) TTRR (TWS)- మొత్తం 2 సెట్లు WD-SC సెక్షన్ (1 ఇన్ 12–2 సెట్లు–TWS) కొరకు కొత్త TWS 60Kg తో రన్నింగ్ లైన్స్‌లో ప్రస్తుతమున్న 52/ 60Kg మరియు లెడ్ రైల్స్ & క్రాసింగ్స్ యొక్క త్రూ టర్నౌట్ రైల్ రెన్యువల్. **సుమారు విలువ:** రూ. 69,74,557.80, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 1,39,500/–, **టెండరు బుక్ ధర:** రూ. 0/–

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి.

* **IRSGCC-2022** ప్రకారం, ఇ–టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీచేయబడును **(Ref: IRGCC 2022 పార్ట్–I, క్లాజ్–3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/ సికింద్రాబాద్

టెండరు ప్రకటన PUB/0264

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 02.04.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, టెండరు నం. C_SG_36_493, **తేది:** 12.03.2024. **పని పేరు:** 1. బాక్స్ పుషింగ్ మెథడ్ ద్వారా NPL-LPI స్టేషన్ల మధ్య కి.మీ. నం. 152/4-6 వద్ద LC 23(M) స్థానంలో ప్రతిపాదిత RUB కొరకు అదనపు వెంట్‌కు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 2. BPQ-KZJ సెక్షన్‌లో వంతెన నం. 31 అప్, 31 డౌన్, 39 అప్ & 142 అప్ యొక్క కోడల్ లైఫ్ పూర్తయిన నాలుగు (4) గిర్డర్ వంతెనల పునరుద్ధరణ కొరకు ప్రతిపాదనకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 3. DKJ-MUGR సెక్షన్‌లో వంతెన నం. 65kk, 9kk, 65,69,114,125,130,131, 145, 152 & 155 యొక్క కోడల్ లైఫ్ పూర్తయిన పదకొండు (11) గిర్డర్ వంతెనల పునరుద్ధరణ కొరకు ప్రతిపాదనకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 4. SNF-MLY సెక్షన్‌లో వంతెన నం. 31,35,39 & 2 యొక్క కోడల్ లైఫ్ పూర్తయిన నాలుగు (4) గిర్డర్ వంతెనల పునరుద్ధరణ కొరకు ప్రతిపాదనకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 5. VKB-PRLI సెక్షన్‌లో వంతెన నం. 33,96,178 & 182 యొక్క కోడల్ లైఫ్ పూర్తయిన నాలుగు (4) గిర్డర్ వంతెనల పునరుద్ధరణ కొరకు ప్రతిపాదనకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 6. వంగపల్లి (WP) స్టేషన్ వద్ద SC-KZJ సెక్షన్ ప్రతిపాదిత 3 మీ. వెడల్పు FOBకి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 7. లింగంపల్లి జగిత్యాల (LPJL) స్టేషన్ వద్ద PDPL-NZB సెక్షన్ ప్రతిపాదిత 3 మీ. వెడల్పు FOBకి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 8. హల్బర్గ (HBU) వద్ద ML నుండి HLకు PF-01 యొక్క ప్రతిపాదిత ఎత్తు పెంచుటకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు, IRPSM ID: 11.05.53.22.3.54.020, PH 5300. 9. మల్ఖేడ్ రోడ్ (MQR) వద్ద ప్రస్తుతమున్న PF-2/3 యొక్క ప్రతిపాదిత రీహాబిలిటేషన్‌కు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు, IRPSM ID: 11.05.53.22.3.54.018, PH 5300. 10. నవాండ్గి (NAW) వద్ద ML నుండి HLకు PF-02 యొక్క ప్రతిపాదిత ఎత్తు పెంచుటకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు, IRPSM ID: 11.05.53.22.3.54.017, PH 5300. 11. KZJ-SC సెక్షన్‌లో కి.మీ. నం. 228/ 32–36 6x12.20m GB వద్ద ప్రతిపాదిత వంతెన నం. 318 డౌన్‌కి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 12. KZJ-SC సెక్షన్‌లో కి.మీ. నం. 263/23–25 4x12.20m GB వద్ద ప్రతిపాదిత వంతెన నం. 366 అప్‌కి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 13. KZJ-BPQ సెక్షన్‌లో కి.మీ. నం. 348/2–4 2x12.20m GB వద్ద ప్రతిపాదిత వంతెన నం. 31 డౌన్‌కి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 14. SC-WD సెక్షన్‌లో కి.మీ. నం. 193/13–15 2x6.30m(Skew) GB వద్ద ప్రతిపాదిత వంతెన నం. 245 డౌన్‌కి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 15. బేగంపేట మరియు సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య కి.మీ. నం. 190/38–42 వద్ద వంతెన నం. 239 యొక్క ప్రస్తుత తుప్పుపట్టిన ప్లేట్ గిర్డర్లకు మరమ్మతులకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **సుమారు విలువ:** రూ. 9023764.44, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 180500/–, **టెండరు బుక్ ధర:** రూ. 0/–

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి.

* **IRSGCC-2022** ప్రకారం, ఇ–టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీచేయబడును **(Ref: IRGCC 2022 పార్ట్–I, క్లాజ్–3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/ సికింద్రాబాద్

టెండరు ప్రకటన PUB/0263

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 02.04.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం. 1, టెండరు నం. C_SG_36_492, **తేది:** 12–03–2024, **పని పేరు: 1.** ఎయిర్ పుషింగ్ మెథడ్ ద్వారా GNN యార్డు వద్ద 1x5.50x5.00m సైజ్ ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కి.మీ. 554/2–4 వద్ద LC No. 135 (M) అప్, డౌన్ & మూడవ లైన్ పోర్షన్ స్థానంలో ప్రతిపాదిత రోడ్డు అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **2.** ఎయిర్ పుషింగ్ మెథడ్ ద్వారా INK-KDM స్టేషన్ల మధ్య 1x5.50x5.00m సైజ్ ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కి.మీ. 417/3–5 వద్ద LC No. 75 (M) అప్, డౌన్ & మూడవ లైన్ పోర్షన్ స్థానంలో ప్రతిపాదిత రోడ్డు అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **3.** ఎయిర్ పుషింగ్ మెథడ్ ద్వారా YGL-NKD స్టేషన్ల మధ్య 1x5.50x 5.00m సైజ్ ప్రికాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కి.మీ. 402/12–14 వద్ద LC No. 70 (M) అప్, డౌన్ & మూడవ లైన్ పోర్షన్ స్థానంలో ప్రతిపాదిత రోడ్డు అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **4.** బాక్స్ పుషింగ్ మెథడ్ ద్వారా MABD-GUU స్టేషన్ల మధ్య కి.మీ. 447/1–3 వద్ద LC No. 86 (M) అప్, డౌన్ & మూడవ లైన్ పోర్షన్ స్థానంలో ప్రతిపాదిత రోడ్డు అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **5.** బాక్స్ పుషింగ్ మెథడ్ ద్వారా CLE-YGL స్టేషన్ల మధ్య కి.మీ. 394/19–21 వద్ద LC No. 68 (M) అప్, డౌన్ & మూడవ లైన్ పోర్షన్ స్థానంలో ప్రతిపాదిత రోడ్డు అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణానికి సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **సుమారు విలువ:** రూ. 2,05,18,533.68, **బిడ్ సెక్యూరిటీ/ బయానా:** రూ. 2,52,600/–, **టెండరు బుక్ ధర:** రూ. 0/–

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించండి. బిడ్ సెక్యూరిటీ/బయానా GCC 2022 ప్రకారం చెల్లించాలి.

* **IRSGCC-2022** ప్రకారం, ఇ–టెండరు ఫారాలు టెండరుదారులు అందరికి ఉచితంగా జారీచేయబడును **(Ref: IRGCC 2022 పార్ట్–I, క్లాజ్–3)**

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/ సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నెం.లు C/E/29/Elec/M/SC/56/PA/OT/2022-23, తేది: 12-03-2024. PUB/0265

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ ఇచ్చిన పని కొరకు 03-04-2024న 15.00 గంటల వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.1. ఇ-టెండరు నెం.: ఇ-టెండరు నెం. C/E.29/Elec/M/SC/56/PA/OT/2023-24. ఇ-టెండరు నెం. E-M-SC-56-OT-2023-24. **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ శాఖ – అమృత్ భారత్ స్టేషన్ పథకంకి సంబంధించి వివిధ స్టేషన్ల వద్ద ప్యాసింజర్ లిఫ్టులు సరఫరా మరియు స్థాపన (మొత్తం 12 నెం.లు) (ZN, YDD, MDR, PDPL, ZB & BMT స్టేషన్లు ప్రతిదాని వద్ద 2 నెం.లు). **టెండరు విలువ (రూ.):** 34902134.00, **బయానా (రూ.):** 324500.00, **CTF (రూ.):** 0.00, **పూర్తిచేయు కాలం:** 9 నెలలు.

A0326 సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (M)/సికింద్రాబాద్.

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

ఫ్రాఫార్మా 10-01 "బహిరంగ ప్రకటన" PUB/0276

దక్షిణ మధ్య రైల్వేలోని దిగువ తెలిపిన సెక్షన్‌లో పూర్తి చేయబడిన సెక్షన్‌లోగల రైల్వే లైన్లు మరియు ఆవరణలు వినియోగించు వారందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, 25000 ఓల్టులు, 50Hz, ac ఓవర్‌హెడ్ ట్రాక్షన్ వైర్లలో సెక్షన్‌కు ఎదురుగా నిర్దేశించిన తేదీన లేదా ఆ తరువాత విద్యుత్ సరఫరా జరుగుతుంది. సదరు తేదీన మరియు నుండి అన్నివేళలా ఓవర్‌హెడ్ ట్రాక్షన్ లైను లైవ్‌గా పరిగణింపబడతాయి మరియు అనధీకృత వ్యక్తి ఎవరూ కూడా సదరు ఓవర్‌హెడ్ లైన్ సమీపంలోకి ప్రవేశించరాదు లేదా పని చేయరాదు.

సెక్షన్	తేది
సికింద్రాబాద్ డివిజన్‌లో OHE మాస్ట్ Loc 5/5A (Km/Ch: 05/163.30) నుండి Loc: 5/13B (Km/Ch: 05/559.30) వరకు SCCL యొక్క మణుగూరు CSP యార్డ్ యొక్క సిక్‌లైన్	18-03-2024

A0346 సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/(ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్), సికింద్రాబాద్

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

No. Y/C. e-Auction/HYB/2023-24 తేది:12.03.2024 PUB/0266

హైదరాబాద్ డివిజన్‌లో కమర్షియల్ కాంట్రాక్టుల కొరకు ఇ-వేలం కొరకు ప్రకటన

కమర్షియల్ ఎర్నింగ్ కాంట్రాక్టులు & NFR కాంట్రాక్టుల కొరకు హైదరాబాద్ డివిజన్ ఇ–వేలం అమలు చేసింది. తదనుగుణంగా, HYB డివిజన్ దిగువ కేటగిరీల కొరకు ఇ–వేలం ప్రాసెస్ చేసింది.

క్ర. సం.	కేటగిరి	కేటలాగ్ నం.	వివరాలు	వేలం తేది	వేలం ప్రారంభ సమయం	వేలం ముగింపు సమయం
1	పార్కింగ్	HYB-PRKG-033	05 స్టేషన్లు అనగా సఫిల్‌గూడ, బొల్లారం (రెండవ వైపు), నవీపేట్, గుండ్లపోచంపల్లి & సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్ల వద్ద పార్కింగ్ లాట్‌లు అందజేయుట	21.03.24	10:00	11:10
2	పార్శిల్	HYB-SLR-Parcel	Train No. 1.17652 (F-2) 2.16353 (F-1, F-2 & R-1) 3.17064 (F-1& F-2) 4.22715 (F-1) 5.12785 (F-1) 6.17028 (F-1 & F-2) 7.17603 (F-2)	21.03.24	11.00	13.10
3	MSS-HYB-KRNT-Hlthk-13-24-1 (సకలవిధ స్టాటిక్ సర్వీస్–హెల్త్ కియోస్క్)	HYB-MSS-06	కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ వద్ద హెల్త్ కియోస్క్ స్థాపన, నిర్వహణ మరియు ఆపరేషన్	27.03.24	11.00	11.40
4	MSS-HYB-NZB-Hlthk-8-24-1 (సకలవిధ స్టాటిక్ సర్వీస్–హెల్త్ కియోస్క్)	HYB-MSS-06	నిజామాబాద్ రైల్వే స్టేషన్ వద్ద హెల్త్ కియోస్క్ స్థాపన, నిర్వహణ మరియు ఆపరేషన్	27.03.24	11.00	11.30
5	ADVT-EFF-152648-24-1 (అడ్వర్టైజింగ్–రైలు లోపల) (ఫుల్ ఫేస్)	HYB-CP-30	రైలు నం. 17625 KCG-RAL ఎక్స్‌ప్రెస్ వయా గుంటూరు బయట అడ్వర్టైజింగ్ హక్కులు అందజేయుట	28.03.24	11.00	11.30
6	ADVT-EFF-95527-24-1 (అడ్వర్టైజింగ్–రైలు లోపల) (ఫుల్ ఫేస్)	HYB-CP-30	రైలు నం. 12797/12798 కాచిగూడ– చిత్తూర్ వయా కర్నూల్ సిటీ, డోన్ బయట అడ్వర్టైజింగ్ హక్కులు అందజేయుట	28.03.24	11.00	11.40
7	పార్కింగ్	HYB-PRKG-034	వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ లాట్ అందజేయుట	29.03.24	11.00	11.30

A0331 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్